తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి



## వాడవాడ నా కొలువుదీరిన గణనాథులు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వాడవాడనా గణనాథులు కొలువు తీరారు. ఈ మేరకు గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపాలను సర్వాంగ సుందరంగా విద్యుత్ లైట్లతో పూల మాలలతో రంగ రంగ వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నవి నుండి అతి భారీ గణనాధులను కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా బ్యాండ్ మేళాలతో గణనాధుని పూజ పురస్కారాలతో మంత్రోచ్చారణల మధ్య గణనాధుని మండపంలో కొలువు తీర్చారు. అన్ని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పండుగ వాతావరణం నెల కొంది నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ గణనాథుడికి విశేష పూజలు చేస్తున్నారు.

## విఆర్ఎల సమ్మెకు మద్దతు తెలిపిన పిఆర్టీయు



**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపిన పిఆర్టియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఆలేరు మండల వీఆర్ఎ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 39వ రోజుకు చేరుకున్నాయి. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన వీఆర్ఎలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంద సోమరాజు, సుదర్శన్, జోసెఫ్, అప్పన్న, వీఆర్ఎల సంఘం అధ్యక్షుడు రాసమల్ల సంతోష్, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడం అభినందనీయం బీర్ల అయిలయ్య



**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవలు చేయడం అభినందనీయమని బీర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం న స్థానిక బీసీ కాలనీలో సమస్యల పై సమావేశం కార్యక్రమం లో భాగంగా అయిలయ్య సమక్షంలో తెరాస, బీజేపీ నుండి భారీ జన సమీకరణ తో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో 188 గ్రామాలకు గాను 120 గ్రామాల లో బీర్ల ఫౌండేషన్ అధ్యర్యంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, 2018 లో బీర్ల ఫౌండేషన్ స్థాపించామని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక 108 సేవలను బంద్ చేశారని, ఆలేరు ప్రజలకు అందుబాటులో ఉండి ఉచిత సేవలు అందియాలని నియోజకవర్గం ప్రజలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా మూడు అంబులెన్సు సేవలు ను ప్రారంభించామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలేరు మున్సిపల్ ప్రజలకు ఉచితంగా వెయ్యి నుండి 1500 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. బీసీ కాలనీ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. బీసీ కాలనీ పై సమస్యలు కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఎజాజ్ మాజి, ఎంపీటీసీ జనుద్దీన్, వల్లపు ఉప్పలయ్య, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, కర్రె శ్రీను, మహిళా టౌన్ అధ్యక్షురాలు పాము అనిత పద్మశాలి యువజన అధ్యక్షులు దారం శంకర్, రాపల్లి విక్రమ్, చిట్టిమిళ్ల ఉదయ్, వెళ్ళ నవీన్, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్, కర్రె అజయ్ , దడిగే అనిల్, చిన్నం రాజు,బాబా, అంద అఖిల్, జాంగిర్ బీసీ కాలనీ వాసులందరూ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

.నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయులు నిరసన

.తహసీల్దార్‌కు వినతి పత్రం



**ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలంటూ పీఆర్టీయు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయులు గురువారం నిరసన 1సెప్టెంబర్ ను పెన్షన్ విగ్రహ దినంగా ప్రకటిస్తూ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపగాని సుధాకర్, ప్రధాన కార్యదర్శి చౌదర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## దండు మైసమ్మకు వీఆర్ఏల వినతి



**ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఎస్ మండలంలో నిరవధిక సమ్మెలో భాగంగా వీఆర్ ఏలు 38వ తమ దీక్ష లో కొనసాగిస్తున్నారు వీఆర్ఏలు నెమ్మికల్ దండు మైసమ్మకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కాసాని వెంకన్న, సైదులు, మండల అధ్యక్షుడు ముత్తయ్య ,నాగయ్య, పాపయ్య, ఉపేందర్, సురేఖ, మైబెల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తండ్రి మారయ్య జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని వందమంది భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకున్న జీవిస్తున్న కార్మికులందరు లేబర్ ఇన్సూరెన్సు కార్డులు కలిగి ఉండాలన్నారు. లేబర్ ఇన్సూరెన్సు కార్డు ఉంటేనే తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ నుండి వచ్చే కార్మిక సంక్షేమపథకాలు, భీమా పథకాలను పొందవచ్చని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్సు ఉంటే ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6.30లక్షలు వారి కుటుంబసభ్యులకు అందుతుందని అన్నారు. సహజ మరణం సంభవిస్తే రూ.1.15లక్షలు, శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ.4.15 లక్షలు, తాత్కాలిక అంగవైకల్యం సంభవిస్తే రూ.2.15 లక్షలు అందుతాయని అన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఆడపిల్లలు ఉంటే వారి వివాహ కానుకగా రూ.30వేలు, కూతురుగాని, భార్య గాని గర్భిణీ ఐతే వారి ప్రసవానికి అయ్యే ఖర్చు నిమిత్తం రూ.30వేలు అందించబడతాయని అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ ఇన్సూరెన్సు కార్డు విధిగా భావించి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కటకం వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సృజన పరమేష్, గుగులోత్ బద్రు, ఎర్ర రమేష్, ఈరు నాయక్, కోడిదల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి టిపియుయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్



**సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రభుత్వ ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేసి పాఠశాల విద్యాశాఖ లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి, అన్ని క్యాటగిరీల బదిలీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని పరిరక్షించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుయస్) జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తేది 01.9.2022 గురువారం టిపియుయస్ చివ్వేంల మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని బీబీగూడెం, జాంలా తండా, మున్యా నాయక్ తండా, చివ్వేంల, వట్టి ఖమ్మం పహాడ్ , చందుపట్ల, అక్కలదేవి గూడెం, బద్యా తండా, పాచ్యా తండా, జయరాం గుడి తండా, పొలిమేర సూర్య తండా, పిల్లల జగ్గు తండా, హాలవత్ తండా తదితర గ్రామాల్లోని పలు ప్రాథమిక, ఉన్నత, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో ఆయా ఉపాధ్యాయులకు తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన యామా రమేశ్ మాట్లాడుతూ జిల్లా లోని పాఠశాలల్లో తక్షణమే పారిశుధ్య కార్మికులను కొనసాగించాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జిల్లా కోశాధికారి లింగంపల్లి హరి ప్రసాద్, మండల శాఖ అధ్యక్షులు బట్టిపల్లి సాయి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి యలమకొండ కృష్ణా రెడ్డి, జిల్లా నాయకులు పోతుగంటి శ్రీనివాసరావు తదితర సంఘ బాధ్యులతో పాటు కోటిరెడ్డి, సురేష్, రాంబాయి, ప్రభాకర్ , దేవానంద్, హరిత, శ్రీదేవి, విమల, యాదగిరి,పద్మజ, నాగమణి, రవీందర్, అరుణ, మాధవి, నాగలక్ష్మి, శాంతి తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు

**మునుగోడు రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. బిజెపిలో చేరిన వారికి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్ యక్రమంలో బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి

.సూర్యాపేట నియోజక వర్గంలో ప్రతి నెల 9 కోట్లు పింఛన్లు చెల్లింపు

.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త:**




అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణా రాష్ట్రం ముందంజలో ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల కి సంబందించిన కార్డులను జెడ్.పి. చైర్ పర్సన్ గుజ్జా దీపికా యుగంధర్, జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ లతో కలసి పెన్ పహాడ్ లబ్ధిదారులు 1295, చివ్వేంల మండలం 1067 మంది లబ్దిదారులకు కొత్త కార్డులు అందచేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. నియోజక వర్గంలో 72 వేల కుటుంబాలు ఉండగా వాటిలో 60 శాతం మంది పెంచన్లు పొందుతున్నారని నెలకు 90 కోట్లు చెల్లింపులు చేస్తున్నామని జిల్లాలో ఇప్పటివరకు వివిధ రకాల పింఛన్ల కింద రూ.600 కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందించని స్పష్టం చేశారు. తెలంగాణలో జరిగే అభివృద్ధిపై ఇతర రాష్ట్రాలలో చర్చ జరుగుతుందని దేశంలోని 28 రాష్ట్రాలలో ఎక్కడకూడా కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు బంధు పథకాలు లేవని ముఖ్యనీగా రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం గా 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పింఛన్లు 600 అలాగే వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేస్తున్నారని ఇచ్చే 6 గంటల కరెంటులో కోతలు విధిస్తూ న్నారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు తెలంగాణ అభివృద్ధిని పరిశీలించి వెళుతున్నారని అన్నారు. తెలంగాణలో గంగా జామున తెహజీబ్ ఉందని ఒకరినొకరు సోదర భావంతో పండుగలు గొప్పగా జరుపు కుంటున్నారని తెలిపారు. జిల్లా రైతాంగంలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చి పంట సాగులో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాని ఈ సందర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి. సి.ఈ ఓ సురేష్, ఆర్.డి.ఓ రాజేంద్ర కుమార్, పి.డి. కిరణ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీలు నెమ్మది బిక్షం, కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కమీషనర్‌కు వినతి



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 1:** హాలియా మున్సిపాలిటీ అలీనగర్ జంక్షన్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. హాలియా మున్సిపాలిటీ 165వ జాతీయర రనహదారి పక్కన నలల్లగొండకు వెళ్లు అలీనగర్ జంక్షన్ నందు మిర్యాలగూడ మరియు జడ్చర్ల, మరియు నల్లగొండ కలిసినటువంటి 3 దారుల కలయికలు ఉన్న సెంటర్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేశ్వర్లు, లింగాల ప్రభాకర్, కుక్కమూడి ముత్యాలు, రేపాక నర్సింహ, కసిపాక ముత్యాలు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి అర్థిక సహాయం



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 1:** అనుముల మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన నిరుపేద హరిజన యువతి కొండ భాగ్యమ్మ పూరిగుడిసె షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమై వస్తువలన్నీ కాలిపోవడం మన అపద్బాంధవులు స్వచ్చం సంస్థ వారు అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్బంగా సుమారు 4వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులను మాజీ సర్పంచ్ చీమల కోటయ్య, కాలం రాంచంద్రారెడ్డి చేతుల మీదుగా గృహిణికి అందజేశారు. కార్యక్రమంలో మద్దెల ప్రసాద్, సైదయ్య, పౌల్, కృష్ణయ్య, రాములు, శ్రీనయ్య, పరుశురాం, రాములు, శేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, రామలక్ష్మారెడ్డి, సత్యనారాయణ, కృష్ణయ్య, నగేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మునావర్‌ఫారుకిని అరెస్ట్ చేయాలి



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** హిందూ దేవి దేవతలను కించపరుస్తూ కామెడిషోలు నిర్వహించే మునావర్‌ఫారుకి అరెస్ట్ చేసి అతని షోలకు అనుమతులు రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్ట్ చేసి పిడి యాక్ట్ నమోదు చేయడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణంలో విహెచ్‌పి అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తక్షణమే రాజాసింగ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ, రావుల నాగరాజు, మాశెట్టి రాజేష్, బోలేపల్లి మదుమోహన్, తిరుపతి, అనిల్, మహేష్, శివ, దత్తు, అరుణ్, ఉదయ్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## షోషణ మాసం విజయవంతం చేయాలి

-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** ప్రభుత్వ నిర్ణయం మేరకు సెప్టెంబర్ నెల మొత్తం జరుపుకునే పోషణ మాసం విజయవంతం చేయాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశించారు. గురువారం నిర్వహించిన సమావేశంలో అంగన్‌వాడీలేనుద్దేశించి అమె మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాన్ని టీచర్స్ అందరూ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కోరారు. మొదటివారంలో పోషణ మాసం వలన కలిగే ప్రయోజనాలను విస్తృత ప్రచారం చేయాలన్నారు. తల్లులు పిల్లల డేటా సేకరించాలన్నారు. రెండవ వారంలో తల్లిపాల అవగాహన కార్యక్రమాలు, కిశోర బాలికలకు అనేమియా క్యాంపు, పోషణలోపం ఉన్న పిల్లల గుర్తింపును ఎన్అర్‌సికి రిఫర్ చేయడం 3వ వారం అరోగ్యానికి యోగా ప్రాముఖ్యతను తెలియజేయుట నాలుగవవారంలో సాంప్రదాయ వంటకాలపై అవగాహన, స్త్రీల అరోగ్యం పట్ల జాగ్రతలు వివరించాల్సి ఉంటుందన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక అసంబద్ధ విధానాలపై ఐక్యంగా ఉద్యమిద్దామని రైతు సంఘం జిల్లా వరి కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. రైతు డిమాండ్స్ డే పురస్కరించుకొని గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో సిపిఐ జెండా అవిష్కరించి మాట్లాడుతూ బోరు బావుల వద్ద మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించే ప్రక్రియ కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగమన్నారు. మీటర్ల బిగింపును రైతులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. అరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందక రైతులు అప్పుల పాలై అత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 1:** హాలియా మున్సిపాలిటీ అనుముల మండలంలో వినాయక చవిది వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీలో పలు చోట్ల మండపాల్లో గణపతులను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హాలియా సాయిమందిరంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. సాయిమందిరంలో మట్టి వినాయకుడిని వీరమళ్ల కృష్ణయ్యధనమ్మ, లడ్డును దూపాటి అంజమ్మరాజు, వస్త్రాలను సముద్రాల అరవింద్‌త్రివేణిలు సమర్పించారు. అదే విధంగా హాలియాలోనొ బొడ్రాయి బజార్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి: పిఆర్టియు



**గుర్రంపోడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సిపిఎస్‌ను రద్దు చేసి ఉపాధ్యాయ, ఉద్యోగులందరికి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశీల్దార్ రుక్సానా బేగంకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు అధ్యక్ష, కార్యదర్శులు మేకల అన్నెపురెడ్డి, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ 2004లో ప్రవేశపెట్టిన సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, రాములు, బీషణ్‌కుమార్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యాక్షులు ఎండి.గౌస్‌మోహియుద్దీన్, నరేష్‌కుమార్, రవీందర్, కసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో భరోసా



**గుర్రంపోడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సిఎం కెసిఆర్ లక్ష్యమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండంలోని పాశంవారిగూడెం గ్రామంలో ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారన్నారు. ఆసరాతో వృద్ధులకు, వితంతువులకు, బీడి కార్మికులకు, కిడ్ని వ్యాధి గ్రస్తులకు, గీత, చేనేతలకు అండగా ఉన్నారన్నారు. పెన్షన్ రాని వారు బాధపడవద్దని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో మాట్లాడి పెన్షన్ మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం అలివేలమ్మ, పంచాయితీ కార్యదర్శి నవత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకర్ల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

**వేములపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలేకర్లుగా పనిచేస్తూ సీనియర్ విలేకర్లమని చెప్పి బియ్యం తరలిస్తున్న లారీని అడ్డగించి బెదిరింపులకు గురిచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు పట్టణానికి చెందిన చెరుకూరి శ్రీనివాస్, దక్కుమళ్ల సుధీర్‌కుమార్‌లతో పాటు పిడుగురాళ్లకు చెందిన కంపాల సూరిబాబు అనే డ్రైవర్ ముగ్గురు ముఠాగా ఏర్పడి బియ్యం తరలించే లారీని అడ్డగించి బెదిరింపులకు గురిచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. బుధవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం శివారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వినుగొండలోని శివసాయి ట్రెడర్స్ నుండి గుజరాత్ రాష్ట్రానికి 330క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తున్న లారీ నెంబర్: జిజె37టి6280ను అడ్డగించి లారీడ్రైవర్ సెల్‌ఫోన్ నుండి బియ్యాన్ని తరలించే యజమానులకు ఫోన్‌చేసి విలేకర్లమని చెప్పి రూ.25వేలు డిమాండ్ చేసి రూ.3వేలు తీసుకోవడం జరిగింది. ఈ విషయమై శివసాయి ట్రేడర్స్ యజమాని వేములపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో భాగంగా మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణలో స్థానిక ఎస్ఐ ఎం.శ్రీను ముగ్గురు నిందితులను పట్టుకుని మూడు సెల్‌ఫోన్‌లు, విలేకరి గుర్తింపుకార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సివిల్ సప్లయ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బియ్యం శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని సివిల్ సప్లయ్ అధికారి రామకృష్ణారెడ్డి తెలిపారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల హక్కులను భంగం కలిగించే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినాన్ని నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాడ్గులపల్లి తహశీల్దార్ అర్చనుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు చింతకాయల రామచంద్రు, మద్దిరాల నిరంజన్‌రెడ్డి, నర్సింహనాయక్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, వెంకట్రాములు, అరుణ్‌రమేష్, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊకొండి గ్రామానికి చెందిన మేడి కేషయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తక్షణ సహాయంగా రూ.10వేలు పంపించగా టిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రవి, మాదగోని రుషిగౌడ్, దేవలోకం, బొడ్డుపల్లి శంకర్, గురిజాల శ్రవణ్, బొడ్డుపల్లి అంజయ్య, మేడి మల్లేష్, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



**మునుగోడు రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మునుగోడులో ప్రభుత్వ డిగ్రీ గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలని ఉజ్వల రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు నాగరాజుగౌడ్, బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు గురువారం వినతిపత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల పేద, మధ్యతరగతి విద్యార్థులు పైసలు లేక, చదవలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో ప్రభుత్వ డిగ్రీ గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట శిర్గమల్ల హరిబాబు ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



**మునగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉపాధ్యాయులు మండల వ్యాప్తంగా గురువారం విధులకు హాజరయ్యారు. అదే విధంగా పిఆర్టియు మండల శాఖ తరపున తహసీల్దార్ కృష్ణానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, మండల శాఖ గౌరవ అధ్యక్షురాలు సాయి ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి మేకల మధుబాబు, అసోసియేట్ అధ్యక్షుడు పందిరి రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు సునీత, జ్యోతి, ఒరుగంటి రవి, శ్రీకాంత్‌రెడ్డి, పల్లా శ్రీనివాస్, నాంచారయ్య, పీర్‌సాహెబ్, అంబేద్కర్, వెంకటనారాయణ, కిరణ్, ఆజాం బాబా, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## 39వ రోజు కొనసాగుతున్న విఆర్ఎల సమ్మె



**మునగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** సమస్యల పరిష్కారం కోసం విఆర్ఎల చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 39వ రోజుకు చేరింది. తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెకు గురువారం పలువురు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులందరికీ పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అదే విధంగా హెల్త్ కార్డులు, గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఎల జెఏసి నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్దలతో నిర్వహించాలి



**కోదాడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
సకల శాస్త్రాలకు అధిపతి, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తిశ్రద్దలతో హిందువులు గణనాధుడిని ఆరాధిస్తారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విజయ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి నవరాత్రోత్సవాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆటోమొబైల్స్ యూనియన్, 19వ వార్డు, డిఎంఎఫ్‌సి యూత్, సన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానం, లక్ష్యసాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ సకల జన సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. తలపెట్టిన కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగేలా సుఖశాంతులతో జీవించేలా నియోజకవర్గ ప్రజలందరికీ ఏకదంతుని దీవెనలు అందాలని ఆయన ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, చందు నాగేశ్వరరావు, పైడిమర్రి సత్యబాబు, వంటిపులి రమా శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ, ఖదీర్, ఖాజా, మైసా రమేష్, కోట మధుసూదన్, సాధిక్, చింతల నాగేశ్వరరావు, దశరథరెడ్డి, రోజారమణి, బొలిశెట్టి కృష్ణయ్య, రహ్మాం, చత్రయ్య, కెఎల్ఎన్ ప్రసాద్, వీరస్వామి, ఉపేందర్, సందీప్, తాజుద్దీన్, బత్తుల ఉపేందర్, మీరా, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి కటాక్షంతో ప్రజలు విఘ్నాలు తొలగిపోవాలి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** పట్టణంలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద వినాయక చవితి సందర్భంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కటాక్షంతో ప్రజల విఘ్నాలు తొలగిపోవాలని, ప్రజలందరికీ విజయాలు కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లా ప్రసన్న కోటిరెడ్డి, గణేష్ ఉత్సవ సమితి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు ముత్తవరపు పాండురంగారావు, అధ్యక్షులు కనగాల నారాయణ, నూనె సులోచన, ఎర్నేని వెంకటరత్నంబాబు, బత్తినేని హనుమంతరావు, కనగాల వెంకట్రామయ్య, అంబడికర్ర శ్రీనివాసరావు, నిర్వాహకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై. దశరధ రామిరెడ్డి, చింతా నర్సిరెడ్డి, వేణు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

**నడిగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఇళ్లల్లో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. 21 పత్రాలతో పూజలు నిర్వహించారు. చేపట్టిన పనులకు విఘ్నాలు కలగకుండా పూర్తి కావాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. గణేష్ నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి



**నడిగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని నాయకులు డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ బాణోతు జవహర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా కాగిత రామచంద్రాపురం, సిరిపురం ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్‌టియు అధ్యక్షుడు గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామినేని శ్రీనివాసరావు, బత్తిని శ్రీనివాసరావు, నర్సింహరావు, కోటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత



**నడిగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
ప్రభుత్వం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కాగితరామచంద్రాపురం, కరివిరాల, కేశవాపురం, బృందావనపురం గ్రామాలలో రూ. 24 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రహదారులకు మహర్దశ కలిగిందన్నారు. అభివృద్దిపథంలో మండలం కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను, పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. టిఆర్ఎస్ ఫించన్లను పెంచడంతో పాటు అర్హులైన వారందరికీ ఫించన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి, ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు, జడ్పీటిసి బాణాల కవిత నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్లు రాజేష్, రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, టిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, ఉపేందర్‌గౌడ్, కాసాని వెంకటేశ్వర్లు, పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, బడేటి చంద్రయ్య, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి దేవాలయం ప్రారంభం



**నడిగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం విఘ్నేశ్వరుడి ఆలయాన్ని ప్రారంభించారు. హనుమారెడ్డి సహాయ సహకారాలతో దేవాలయ నిర్మాణం పూర్తి చేసినట్లు దాత మైసయ్య తెలిపారు. గ్రామానికి చెందిన తొడేటి మైసయ్య, రాములమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన వినాయక దేవాలయంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్బంగా విఘ్నేశ్వర పూజతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకునేందుకు గ్రామంలో ఆలయాలను నిర్మించుకోవాలన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## పిచ్చి మొక్కలు పెరగడంతో చివరి భూములకందని సాగు నీరు



**నడిగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
మండలంలోని రామాపురం 13-బి కొమరబండ మేజర్ కాలువలో పిచ్చి మొక్కలు పెరగడంతో కాలువ చివరి భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. మేజర్ కాలువ కింద సుమారు 5 వేల ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్దేశించారు. పిచ్చి మొక్కలు పెరగడంతో పూర్తి స్థాయిలో భూములకు నీరందని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత కాలంగా మొక్కలను తొలగించకపోవడంతో ఏపుగా పెరిగి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించి నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

**అనంతగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఎస్ విధానంతో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ మూర్తి, పొనుగోటి కోటయ్య, కాంపాటి ఉపేందర్, వాసంశెట్టి నాగేశ్వరరావు, సునీత, గురవయ్య, క్రాఫ్ట్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి



**అనంతగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ గ్రామాల్లో గణేష్ మండపాలను సందర్శించి మాట్లాడుతూ నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా పోలీస్ శాఖ అనుమతులు పొందాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నవరాత్రులను నిర్వహించుకోవాలన్నారు. ఆయన వెంట ఎఎస్ఐ రమేష్, సిబ్బంది ఉన్నారు.

## బేతవోలు గడీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**చిలుకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో గల మక్తేదార్ తడకమళ్ల సీతారామచందర్‌రావు నిర్మించిన గడీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన గడీ ఇప్పటికే ఆక్రమణకు గురైందని, మిగిలిన దానిని మక్తేదార్ వారసులు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. చారిత్రక గడీని అమ్మకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని మ్యూజియంగా ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు సంఘం డిమాండ్స్‌డే

**చిలుకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో గురువారం రైతు సంఘం డిమాండ్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి రామిశెట్టి కోటయ్య రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెమిడాల రాజు, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇబ్రహీం, వీరబాబు, రమేష్, నాగయ్య, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ఐసి వారోత్సవాలు ప్రారంభం



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
భారతీయ జీవిత భీమా సంస్థ 66వ వార్షికోత్సవాలు గురువారం కోదాడ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని సీనియర్ బ్రాంచి మేనేజర్ భానుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో భీమా అనేది అందరికీ అవసరమని, దేశంలో ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరికైనా ఎల్ఐసి సేవలందిస్తుండడం చాలా గర్వకారణమన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన సంస్థలలో ఒకటిగా ఎల్ఐసి ఉందని పేర్కొన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే వార్షిక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, సిబ్బందికి పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ అప్పారావు, అధికారులు ఎబిఎం కిషన్, శ్యాంబాబు, అరుణ్‌కుమార్, జ్ఞానప్రకాష్, అమర్‌సింగ్, రమేష్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామకృష్ణ, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జియో ట్యాగింగ్ ద్వారా గణేష్ ఉత్సవాల పర్యవేక్షణ



**కోదాడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌లు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గణేష్ ఉత్సవాలు, మండపాల వద్ద రక్షణ చర్యలు, పరిస్థితులపై ప్రత్యేక నిఘా విషయమై కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీ కార్యాలయం నందు గురువారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, దానికి సంబంధించిన రూట్ మ్యాప్, ప్రణాళికతో ముందుకెళ్లాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా ప్రతి విగ్రహాన్ని జియో ట్యాగ్ చేశామన్నారు. ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా ఆకతాయి పనులకు పాల్పడినా., గొడవలు సృష్టించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గణేష్ మండపాల వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన భాద్యత ఉత్సవ కమిటీలపై ఉందని గుర్తు చేశారు. ప్రతి మండపాన్ని పోలీసులు తనిఖీలు చేస్తారన్నారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి మండపాన్ని ఆన్‌లైన్ జియో ట్యాగింగ్ చేశామని, డిజిటల్ మ్యాపింగ్ ద్వారా చెకింగ్ నిర్వహిస్తూ పర్యవేక్షణ చేస్తున్నార్నారు. మండపాల వద్ద భక్తులకు క్యూలైన్ ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలని, నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించాలన్నారు. మండపాల వద్ద శబ్ద కాలుష్యాన్ని కలగజేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, పట్టణ, రూరల్ సిఐలు శివశంకర్, ప్రసాద్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## పెన్షన్ ఉద్యోగుల హక్కు

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉపాధ్యాయులు మండల వ్యాప్తంగా గురువారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. పెన్షన్ భిక్ష కాదని ఉద్యోగుల హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహరావు, సరిత, రాజారావు, రామకృష్ణ, భవాని, పాండురంగాచారి, బోసుబాబు, భిక్షం, శ్రీనివాస్, వేణుకుమార్, నర్సయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ మృతి

**మునగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ వల్లోజు రామలింగయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఆలయ నిర్మాణానికి ఒక ఎకరం పొలాన్ని విరాళంగా ఆయన అందజేసి వచ్చిన పంటతో ధూప దీప నైవేద్యాలకు, ప్రసాదాలకు ఇస్తుండేవాడు. గత 20 సంవత్సరాలుగా దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఉంటూ దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు. ఆలయంలో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని, రామలింగయ్య దంపతులకు గత కొంత కాలం క్రితం కరోనా సోకడంతో రామలింగయ్య భార్య మృతి చెందగా ఆయన కోలుకున్నారు. ప్రస్తుతం రామలింగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

## ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
ఆది దేవుడు విఘ్ననాయకుడు వినాయకుని నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో వినాయక మంటపాలను ఏర్పాటు చేసి విభిన్న రీతులలో అలంకరించి విఘ్ననాయకునికి ప్రధమ పూజలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలో వాసవి భవన్ లో మట్టి వినాయకుని ప్రతిమను ఏర్పాటు చేసి విగ్రహ దాత అయిన పసునూరి దయాకర్ వాసవి దంపతులు ప్రధమ పూజలు నిర్వహించారు. యల్లారెడ్డిగూడెం గ్రామంలోని వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రంలో నిర్వాహకులు రంగ శేఖర్ ,మీలా సోమయ్యల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాల వినియోగం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు, పసునూరి పాండురంగయ్య, రంగ కృష్ణయ్య, గంధం భాస్కర్, బండారు రాంబాబు, పబ్బతి ప్రసాద్, దాచేపల్లి రంగయ్య, రవీందర్, శ్రీశైలం, ఇడుకుళ్ళ సంపత్, నల్లగొండ శ్రీనివాస్ , మహిళలు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

## రేగట్టెకు శుభాకాంక్షలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన మాజి ఎంపిపి చెర్వుగట్టు ఆలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిని గురువారం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కలుసుకుని పుష్పగుచ్ఛాలను అందించి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ, చిన్ననారాయణపురం కొత్త నర్సింహ్మ, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, బ్రహ్మణపురం రామకృష్ణ, వడ్డేపల్లి నాగరాజు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయబ్ తహసిల్దార్‌గా స్రవంతి



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**
నేరేడుచర్ల నాయబ్ తహసిల్దార్‌గా నలబోలు స్రవంతి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ నాయబ్ తహసిల్దార్‌గా పని చేసిన మైలా రామిరెడ్డి కోదాడకు బదిలీపై వెళ్లగా హుజూర్‌నగర్ ఆర్‌డివో కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న స్రవంతి ఇక్కడకు బదిలీపై రాగా నేడు పదవీ బాధ్యతలు చేపట్టారు.

## తొండ మత్స్య సహకార సంఘం అధ్యక్షునిగా రామాంజనేయులు

**తిరుమలగిరి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** తిరుమలగిరి మండలం తొండ గ్రామ మత్స్యసహకార సంఘానికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బుడిగె రామాంజనేయులను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వేల్పుల యల్లయ్య, కార్యదర్శిగా వీరేటి గణేష్, సభ్యులుగా నీరెడ్డి మధు, వేల్పుల వెంకన్న, వేల్పుల రవి, వేల్పుల శ్రీనివాస్, వేల్పుల సరిత, గొడుగు జయమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## భూసారాన్ని పెంచుకొని భూమిని కాపాడుకోవాలి – కెవికె శాస్త్రవేత్త లవకుమార్



**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో డిమాండ్స్‌డే పురస్కరించుకొని భూమి సంరక్షణ భూ యాజమాన్య విధానం గురించి గురువారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జెండానుసీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కెవికె శాస్త్రవేత్త లవకుమార్ మాట్లాడుతూ భూసారాన్ని పెంచుకొని భూమిని కాపాడుకోవాలని రైతులను కోరారు. భూసార పరీక్షలు ప్రతి సంవత్సరం ఉంచాలని రైతులకు సూచించారు. భవిష్యత్ తరాలకు ఆహార కొరత రాకుండా ఉండాలంటే భూమిని కాపాడుకోవాలని వారు కోరారు. మొక్కలకు 16 రకాల పోషకాలు అవసరమని, కేవలం 3 రకాల పోషకాల ను మనం అందిస్తున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. జీవ ఎరువులు, జీవ రసాయన ఎరువులు రైతులు వాడాలని వారు కోరారు. భూమిలో సేంద్రియ కార్బన్ లేదని దానిని పెంచుకోవాలని వారు కోరారు. వరికోతలు అయిన తర్వాత రైతులు వరి మొదళ్లను కాలుస్తున్నారని వాటిని కాల్చవద్దని, కాల్చడం వలన అనేక సూక్ష్మజీవులు చని పోతున్నాయని, వాటి వలన భూసారం తగ్గుతుందని వారు తెలియజేశారు. రైతులు అడిగిన అనేక ప్రశ్నలకు వారు జవాబు చెప్పారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వలన అనేక రకాల వ్యర్థాలు వస్తాయని వారన్నారు.

## రైతుల పక్షాన సమరశీల పోరాటాలు చేయాలి – పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారాన్ని తక్షణమే అందించాలి

**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రైతుల పక్షపాతిగా ఉండి అనేక రైతాంగ పోరాటాలు నిర్వహించిందని వారన్నారు. ఆల్ ఇండియా కిసాన్‌సభకు ఎన్‌జీ రంగాలాంటి వారు నాయకత్వం వహించిన విషయం వారు గుర్తు చేశారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన సమరశీల పోరాటాలు చేయాలని వారు కోరారు. జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటల బీమాపథకం అమలుకు నికరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారాన్ని తక్షణమే అందించాలని వారు కోరారు. కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పొజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు, పోడు రైతులకు వాస్తవ సాగుదార్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ శాస్త్రవేత్త దొంగరి నరేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, సూర్యాపేట జిల్లా మహిళ సమాఖ్య కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు .జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, జడ శ్రీనివాస్, ఇందిరా వెంకటేశ్వర్లు, సత్య వతి, వెంకన్న, పొందూరి సత్యనారాయణ, జి.వెంకటరెడ్డి, దొంతగాని సత్యనారాయణ, పశ్య వెంకట రెడ్డి, బెల్లంకొండ రాజా, రామిశెట్టి రాము తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం సీనియర్ రైతు నాయకులకు, మహిళ రైతులకు, కౌలు రైతులకు, యువ రైతులకు సన్మానం చేయడం జరిగింది.

## వైభవంగా గణపతిస్వామి వారి ఉత్సవములు



**మేళ్ళచెరువు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**
మండలకేంద్రమైన మేళ్ళచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు బుధవారం, గురువారం అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాలలో, పుర వీధుల్లో, ప్రతి కూడలిలో సుమారు 300 స్వామివారి విగ్రహాలను ఏర్పాటు చేసి మండల ప్రజలంతా భక్తి శ్రద్ధలతో గణపతిస్వామివారి తొమ్మిది రోజుల ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మేళతాళములతో, భజన కోలాటములతో, ఊరేగింపులతో ప్రతి గ్రామాన, ప్రతి వీధిలో కన్నుల పండువగా ఉత్సవాలు ఆరంభమయ్యాయి. గణపతి స్వామివారికి, శివపార్వతులకు అభిషేకములు, అర్చనలు, విశేషపూజలు, అన్నప్రసాద వితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో అన్ని ఆలయాల అర్చకులు, వేదపండితులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలంతా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిరసన



**తిరుమలగిరి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**
సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పిఆర్‌టియు రాష్ట్ర శాఖపిలుపు మేరకు విద్రోహదినంగా పాటిస్తూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పిఆర్‌టియు మండల అధ్యక్షుడు ఆలకుంట్ల రాములు, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట నర్సయ్య, సత్యనారాయణరెడ్డి, పుల్లయ్య, సోమేశ్వరరావు, యాదగిరి, యుటిఎఫ్ నాయకులు చల్లగుండ్ల సోమయ్య, శ్రవణ్‌కుమార్, విఎల్ఎన్.చార్యులు, మల్లయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల్ల భీమా పథకాన్ని అమలు చేయాలి



**నేరేడుచర్లరూరల్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**
పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డిడిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో రైతు సంఘం డిమాండ్ డే సందర్భంగారైతు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ స్వామినాధన్ కమీషన్ నిర్ణయించిన మేరకు పంట మద్దతు ధరకు చట్టం చేయాలని, విద్యుత్ సవరణ చట్టం జివో.నెం.22ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యం, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఐల నాగేశ్వరరావు, కటికోల వెంకన్న, అంజయ్య, శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి రామయ్య, కౌసల్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజించాలి



**నకిరేకల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో మట్టి విగ్రహాలను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ తమ భక్తిని చాటుకోవాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ 320 ఇ పాస్టు డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం వినయకచవితిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీ నియల్ పిఎస్‌టి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిదేవుడైన వినాయకున్ని మట్టితో తయారు చేసి పూజించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావర సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్‌శెట్టి, సభ్యులు రావిరాల అశోక్, వంటెపాక సోమేష్, కందాళ రాజేందర్‌రెడ్డి, కందాళ వెంకట్‌రెడ్డి, సూర్యకుమార్, నారాయణ, బ్రహ్మదేవర రామ కృష్ణ, యానాల రాంరెడ్డి, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



**కట్టంగూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**
గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.60, 64 తీసుకువచ్చిందని, కానీ గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం తమ వేతనాలను పెంచాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆసంఘం నాయకులు పొన్న అంజయ్య, కె.రామలింగయ్య, కాసర్ల స్వప్న, పి.వెంకన్న, ఎ.గిరి, పి.జానయ్య ,ఎ.యాదమ్మ, వై.వెంకన్న, ఎన్.శ్రీను, సిహెచ్ రవి, వినోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**డిండి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చెరుకుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం రాంరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలవ్యాప్తంగా ఐక్య సంఘాల పోరాట సమితి ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయులు పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట భారంగా పరిణమించిన ఈ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు.

## తాజ్‌పూర్‌లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఒరుగంటి ఈశ్వరయ్య అనారోగ్యానికి గురికాగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో రూ.29 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ సురేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆద్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి రమేష్‌గౌడ్, పందుగ కిరణ్, రాంపల్లి అరుణ్, గంజి సందీప్, పల్లెపాటి రామస్వామి, ఉదుత రాజు, రాంపల్లి రమాదేవి, దేవుని బాస్కర్, పల్లెపాటి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

5వ రాష్ట్రీయ పోషన్ అభియాన్ సందర్బంగా పిల్లల్లో లోపపోషనను తగ్గించడం గర్భిణీలు, బాలింతలు, పిల్లల్లో రక్తహీనత తగ్గించడం, మంచి ఆహారపు అలవాట్లు కుటుంబ సభ్యుల్లో కల్పించడంపై జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, అవగాహన సదస్సులు, ర్యాలీలు, సామాజిక వేదికలు, పెరటితోటల పెంపకాలు, మెడికల్ క్యాంపులు, స్థానికంగా లభించే ఆహార పధార్థాలను ప్రదర్శించడం, సాంప్రదాయ వంటకాలు ప్రదర్శించడం, పాఠశాలల్లో 10వ తరగతిలో పోషన్ మానిటర్‌ను కేటాయించి అవగాహన కల్పించడం వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎస్సై రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్‌లు పాటించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎస్సై పరీక్షా ఆగస్టు 7న మరియు కానిస్టేబుల్ పరీక్ష ఆగస్టు 28న నిర్వహించిగా ప్రతి ఉద్యోగాల్లో మరియు నోటిఫికేషన్‌లలో రిజర్వేషన్ పాటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కానీ ఈసారి ఎలాంటి రిజర్వేషన్ లేకుండా ఎస్సి,ఎస్టి,బిసి రిజర్వేషన్‌లో జిరో చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా చాలా మంది ఎసి ్,ఎస్టి,బిసి విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని తక్షణమే స్పందించి ఎసి ్,ఎస్టి వారికి 40 మార్పులు, బిసి వారికి 50 మార్కులు ఇచ్చి రిజర్వేషన్ అమలు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టిపిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవీందర్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, బట్టు రాంచంద్రయ్య, సంతోష్, నవీన్, చందు, ప్రసాద్, కర్ణాకర్, సురేష్, బాస్కర్ యాదవ్, రమేష్, షాదిఖానా మాజి చైర్మన్ సయ్యద్ ముల్తానీష, రావుల రాజు, పల్లెర్ల యాదగిరి, డిఎల్ఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినంగా నిరసన ప్రదర్శణ

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



సెప్టెంబర్ 1 పెన ్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి జిల్లా కమిటి ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శణ చేసి జిల్లా కలెక్టర్‌కు వినతిప త్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయ సంఘాల స్టీరింగ్ కమిటి సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1,2004 నుండి అమలులోకి తీసుకువచ్చి కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి సభ్యులు ఎన్.బాస్కర్, ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, లక్ష్మినర్సింహరెడ్డి, మైలారం సత్తయ్య, తొంట సత్యనారాయణ, బి.కిష్టయ్య, సంగు వనిత, కె.రాజగోపాల్, ఎస్.వెంకటరెడ్డి, సుదర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసి గుప్త జన్మదిన వేడుకలు

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



వాసవీ క్లబ్ ఆద్వర్యంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కెసి గుప్త జన్మదిన వేడుకలు స్థానిక హరిహరపుత్ర అయ్యప ్పస్వామి దేవాయలం శబరీ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ వాసి క్లబ్ ఇంటరే ్నషనల్ స్థాపించి సుమారు 2000 క్లబ్బులతో దేశంలోనే గొప్ప సేవా సంస్థగా రూపుదిద్దుకుం టుందన్నా రు. కోట్లాది రూపాయలు వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహిసు ్తన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు మంచాల ప్రభాకర్, బల్లి సోమశేఖర్, తాటిపల్లి రవీందర్, గట్టు కృష్ణమూర్తి, సోమబనారస్, జీడిగల లక్ష్మయ్య, ఎడవెల్లి ప్రవీణ్, సుగ్గు చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్‌కు సేవలు అందిస్తున్న ఇరుకుల రామకృష్ణను ఘనంగా సన్మానించారు.

## ఏబిఎస్ జిల్లా అధ్యక్షులుగా కనుకుంట్ల

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయాలని కలకోటి మహేందర్ నాయకత్వంలో ఉద్యమిస్తున్న అసైన్డ్ భూమి సమితి జిల్లా అధ్యక్షులుగా కానుకుంట్ల బాబురావును నియమిస్తూ మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూముల తరపున అసైన్డ్ రైతులకు సంపూర్ణ పట్టా హక్కుల కోసం ఉద్యమిస్తానని తెలిపారు.

## బావి తరాలకు కాలుష్యరహిత దేశాన్ని అందిద్దాం

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



వినాయక చవితి పురస్కరించుకుని స్థానిక హౌజింగ్‌బోర్డులో ప్రజలకు, చిన్నారులకు మట్టితో కూడిన గణనాధుని ప్రతిమలను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహలు అందించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన భారతదేశంలో పర్యావరణ యొక్క ఆవశ్యకతను చాటిచెప్పే విధంగా యువకులు నడుము బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశ్, సలావుద్దిన్, మహ్మద్, గట్టు కిషన్‌మర్తి, బొక్క జనార్ధన్‌రెడ్డి, మిట్టింటి బాస్కర్‌రావు, భూపాల్‌రెడ్డి, శేఖర్, వడిచర్ల శరత్ యాదవ్, ఇర్ఫాన్, దామ నిఖిల్, ఆర్పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండివైఖరి ధోరణి మార్చుకోవాలి

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం మేనేజ్‌మెంట్ పాలసీదారులపై, ఏజెంట్లపై చూపిస్తున్న మొండివైఖరి దోరణిని మార్చుకోవాలని భారత జాతీయ భీమా ఏజెంట్ల సంఘం భువనగిరి బ్రాంచ్ అధ్యక్షులు కర్నాల సుదర్శన్ పేర్కొన్నారు. భారత జాతీయ భీమా ఏజెంట్ల సమాఖ్య జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా గురువారం భువనగిరిలో ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇన్సురెన్స్ వారోత్సవాలను ఏజెంట్ల సమాఖ్య బహిష్కరించినట్లు పాలసీదారుల యొక్క పాలసీలపై బోనస్ రేట్లు పెంచాలని, పాలసీదారులు తీసుకునే లోన్లపై ఇంట్రెస్ట్ రేట్ తగ్గించాలని పాలసీదారులు చెల్లించే ప్రీమియంపై జిఎస్‌టి పూర్తిగా ఎత్తివేసి పాలసీదారులకు ఉత్తమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె నర్సింహ, అబ్బగాని వెంకట్‌గౌడ్, అన్నం వీరారెడ్డి, గుగులోతు వెంకన్న, గజ్వెల్లి ప్రవీణ్‌కుమార్, ఏదుపూరి మల్లేశం, బొక్క రాంబాయి, పెంట చంద్రమౌళి, రాంపల్లి వెంకటయ్య, బి.అంజయ్య, రామానాయక్, ఏ.రవిశేఖర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపురంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన లబ్దిదారులు రాసాల కొండయ్య, వీరయ్య రూ.65 వేలు, కందకంట్ల బానుచందర్ రూ.45 వేలు, జనగాం నాగమణి రూ.25,550 చెక్కులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సిఫారసు మేరకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, రాసాల శేఖర్ యాదవ్, సర్పంచ్ నోముల పద్మ మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి మల్లేశ్, పుట్ట వీరేష్ యాదవ్, నల్లమాస సత్యనారాయణ, ఎలకొండ ముచ్చిరెడ్డి, ముంత సతీష్, జనగాం మహేష్, రాసాల గణేష్, పాల క్రాంతి, ఏదునూరి చంద్రపాల్, పిట్టల జమ్మయ్య, రాసాల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరణ్‌కు క్రీడా సేవరత్న అవార్డు

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



గాంధి గ్లోబల్ ఫ్యామిలీ, గాంధి జ్ఞాన్ ప్రతిస్టాన్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు, యువజన విభాగం క్రీడారత్న సేవా అవార్డులను క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్‌గౌడ్ చేతులమీదుగా భువనగిరి పట్టణానికి చెందిన నవభారత్ యువజన సంఘం అధ్యక్షులు సరగడ కరణ్ సేవారత్న అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అతారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, గాంధి గ్లోబల్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి యానాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ జిల్లాగా ప్రకటించాలంటూకేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతి

**డిండి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



డిండి మండల కేంద్రానికి గురువారం విచ్చేసిన కేంద్ర పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖా మంత్రివర్యులు జి.కిషన్‌రెడ్డికి డిండి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని కోరుతూ దేవరకొండ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తుక్కుగూడా నుంచి డిండివరకు జాతీయ రహదారి ఎన్‌హెచ్ 765ను నాలుగు లైన్ల రహదారి మంజూరుకు సంబంధించి రూ.1720 కోట్లను కేటాయించడంపై మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తాను మరో నెలలో డిండిని పర్యటిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నేనావత్ లాలునాయక్, డిండి ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, నాయకులు, దావా శ్రీను, వెంకట్, శ్రీను, సాయిగౌడ్, రాజినీచారి, అమృత్, సందీప్, శేఖర్, రాకేష్‌గౌడ్, సాయి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగమయ్యస్వామికి బోనాలు

**డిండి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



డిండి మండలకేంద్రంలోని గురువారం రోజున బొడ్రాయి వద్ద దయానంద లింగమయ్యస్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా బోనాలతో ఊరేగింపుగా లింగమయ్య స్వామికి సమర్పించిన నైవేద్యాలతో బోనం తలపై పెట్టుకుని ఆడపడుచులు మహిళలు దయానంద లింగమయ్య స్వామి ఆలయానికి తరలివచ్చారు. అనంతరం ఆల యం చుట్టూ ప్రదక్షిణలు చేసి వారివారి కోరికలు నెరవేర్చేటట్లు భక్తులు వేడుకున్నారు. శుక్రవారం రోజున దయానంద లింగమయ్య స్వామి టెంపుల్ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని యాదవ సంఘం అధ్యక్షులు భయ్యా మల్లయ్య తెలిపార.ు కార్యక్రమంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మ కాశన్న,ఉపసర్పంచి నూకం వెంకటేష్, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ,యాదవ సంఘం అధ్యక్షులు భయ్యా మల్లయ్య,బద్దెల తిరుపతయ్య, కుందేళ్ల తిరుపతయ్య, గొడుగు తిరుపతయ్య,మేడమోని నిరంజన్,గొడుగు శ్రీశైలం, వావిళ్ళ అంజి వావిళ్ల రేణయ్య, జబ్బు శ్రీశైలం, జబ్బు విజయ్, వసంత శేఖర్, ఎ.టి.క్రిష్ణ, బొల్లే శైలేష్, బాధమోని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే సిఎం కెసిఆర్ లక్ష్యం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

**నల్లగొండటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



పేదలను అన్నిరకాలుగా ఆదుకోవడమే తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన నల్లగొండ పట్టణంలోని పలు వార్డులలోని లబ్ధిదారులకు పెన్షన్ కార్డులు, ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సబ్బండ వర్గాల సంక్షేమాన్ని,దృష్టిలో ఉంచుకొని ఆసరా పెన్షన్లు మంజూరు చేశారని, ఇప్పుడుఇచ్చిన మాట ప్రకారం 57 సంవత్సరాలకు వయస్సు తగ్గించడంతో ఎంతోమంది వృద్ధులకు, లాభం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పండుతున్నాయని, ఆసరా పెన్షన్లు కొత్తవి ఇవ్వడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పెద్దలా అందరి సంక్షేమాన్ని చూస్తున్నారని వారికి ప్రజల ఆశీర్వాదాలు కావాలని, వారి నాయకత్వాన్ని మరింత పటిష్ట పరచవలసిన అవసరం ఉందని అప్పుడే ఈ రాష్ట్రానికి, మరింత ముందుకు తీసుకుపోవడానికి అవకాశం ఉందన్నారు. ఆయా ప్రదేశాల్లో జరిగిన ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కె.వి.రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర సుధాకర్, ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్,కౌన్సిలర్లు, ఆలకుంట్ల మోహన్‌బాబు, జేరిపోతుల అశ్వినిభాస్కర్‌గౌడ్, ఊట్కూరు వెంకట్‌రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్,బోయినపల్లి శ్రీనివాస్,సమీయుద్దీన్,బషీరుద్దీన్, సింగిల్‌విండో చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి,నాయకులు పిన్నపురెడ్డి, మదుసూదన్ రెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు, దిడ్డి రమేష్ పాల్గొన్నారు.

## వాడ వాడలా కొలువుదీరిన విఘ్ననాధులు

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా వాడ వాడలా విఘ్ననాధులు కొలువుతీరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి నిర్వహకులు, పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. వాడ వాడలా వినాయకులు నెలకొల్పి పూజలు నిర్వహిస్తుండగా కొన్ని మండపాల వద్ద బారీ వినాయకులు నెలకొల్పగా, మరికొన్ని వినాయకుల వద్ద అలకంరణ పూరిత విఘ్ననాధులను నెలకొల్పారు. అలాగే శివాజి యూత్ ఆద్వర్యంలో మట్టి వినాయకున్ని నెలకొల్పారు. కాగా బారీ వినాయక సంబంధిత పూజా సామాగ్రితో పాటు వివిద రకాల అలంకరణ సామాగ్రి అమ్మకాలు బారీగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్‌లు బర్రె జహంగీర్, నువ్వుల ప్రసన్న, సుర్వి లావణ్య, కొలుపుల కమలాకర్, పిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, స్వచ ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుల పంటకు గ్యారంటి చట్టం తీసుకురావాలి

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గ్యారంటి చట్టం తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం ఆలిండియా కిసాన్ సభ దేశవ్యాప్త రైతు డిమాండ్స్ డే సందర్భంగా సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో రైతు సంఘం జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57 సంవత్సరాలు నిండిన ప్రతీ రైతుకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరల ఇవ్వాలని, స్వామినాధన్ కమిటి సిఫారసులను అమలు చేయాలని, గందమల్ల బస్వపూర్ రిజర్వాయర్‌ల పనులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, ముదిగొండ రాములు, వెంకటేశ్, స్వామి, కృష్ణ, రమేష్, సత్యనారాయణ, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాల్వ సమస్యకు పరిష్కారం

**భువనగిరి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

బారీ వర్షం కారణంగా 8వ వార్డులో ఏర్పడిన మురికి కాల్వ సమస్యను గురువారం కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆద్వర్యంలో పరిష్కరించారు. 8వ వార్డులో ఇండ్ల మద్య నుండి మురికి కాల్వ పనులను సిబ్బందిచే పైపలైన్ వేసి, మట్టి పోయించి సమస్యను పరిస్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సభిత గోపాల్, గుండెబోయిన సురేష్ యాదవ్, రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



మండలంలోని ఇంద్రియాల గ్రామం ఎంపిటిసి మొగిలిపాక యాదగిరి తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందింది. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాదుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేలు, నాయకులు భూపాల్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, రావుల శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ఎస్ నిధులు మండలాభివృద్ధికి కేటాయించాలి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

కంపనీలకు చెందిన సిఆర్ఎస్ నిధులు వేరే ప్రాంతాలకు కేటాయించకుండా మండలాభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కంపెనీ క్రషర్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిలాయిపల్లి రోడ్డు నిర్మాణానికి క్రషర్ ర్పతినిధులు సహకరించాలని, గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాదుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, ఎంపిడిఓ బాలశంకర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కంపెనీ క్రషర్‌ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

**గుండాల, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

అడ్మినిస్టేటివ్ గ్రౌండ్‌లో బాగంగా జరిగిన భదిలీల్లో భాగంగా గుండాల తహశీల్దార్‌గా భదిలీ అయిన జి.జ్యోతి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యు సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిషలు కృషి చేస్తానన్నారు. ఇందుకు మండల పరిధిలోని ప్రజా ప్రతినిదులు క్షేత్రస్థాయి అధికారులు అఖిల పక్షాల నాయకులు సహకరించాలన్నారు.

## మోకాళ్లపై నిరసన తెలిపిన విఆర్ఏలు

గుండాల, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :

ఉద్యోగ భద్రత కల్పించడంలో భాగంగా పేస్కేల్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం విఆర్ఏలు మోకాళ్లపై నిలబడి వీనూత్న శైలిలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటి నుండి విఆర్ఏలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం, విఆర్ఏ సంఘం ప్రతినిదులు పాలడుగు సంజీవ, మహబూబ్ అలీ, మమత, శివ, రాజు, లక్ష్మణ్, సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాథలైన ఆడపిల్లల కుటుంబానికి ఆర్ధిక సహాయం

**మోటకొండూర్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిట్టిగల్ల జంగమ్మ వెంకటేశ్‌లు మరణించగా వారి ముగ్గురు కుమార్తెలు మౌనిక, రేష్మ, సహస్రలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలైన ఆడ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే వారి బాధ్యత శిశు సంక్షేమ శాఖ వారు చొరవ తీసుకుని వారిని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా చాకంపల్లి గ్రామానికి చెందిన సాపిడి సత్తయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చాడ శశిదర్‌రెడ్డి, గద్దమల్ల జహంగీర్, పైళ్ల విఠల్‌రెడ్డి, ఏకు సుమన్, లింగస్వామి, అనంతుల లక్ష్మారెడ్డి, బొక్క సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డుల పంపిణి

**మోటకొండూర్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** ఆటో, ట్రాలి వర్కర్స్ యూనియన్ సభ్యులకు ఏఐటియుసి అనుబంధం ఆద్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ గురువారం వారికి గుర్తింపు కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటో మరియు ట్రాలీ కార్మికుల శాఖ ఆద్వర్యంలో ఎల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు గొరెటి రాములు, ఎండి.ఇమ్రాన్, అటో యునియన్ అధ్యక్షులు గన్నెబోయిన వెంకటేశ్, ఆలేటి బాల్‌రాజు, రేగు నర్సింహులు, జీవిలికపల్లి రాములు, గంజి మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఆర్ఏల సమ్మె

**మోటకొండూర్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో విఆర్ఏల సమ్మె 39వ రోజుకు చేరుకుంది. గురువారం విఆర్ఏలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల మండల అద్యక్షులు పప్పుల అనీల్‌కుమార్, నరేందర్, మశ్చగిరి, నాజార్, మొగులయ్య, నర్సయ్య, ఉప్పలయ్య, కవిత, ఝాన్సిరాణి, సుకణ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు మెమోరండం అందజేత

**మోటకొండూర్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**

సిపిఎస్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ తహశీల్దార్ జ్యోతికి పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు గడసందుల మదుసూదన్ ఆద్వర్యంలో గురువారం మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూల ఉమశేఖర్, కొత్త మహదేవరెడ్డి, బైరెడ్డి ప్రకార్‌రెడ్డి, కొరటికంటి వినోధ్‌కుమార్, భూమండ్ల సత్యనారాయణ, నరేందర్, విశ్వరూపం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల అభివృద్దికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జూలూరు గ్రామంలో జూలూరు నుండి పిలాయిపల్లి వరకు కోటి 25 లక్షల నిధులతో మెయిన్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాద్యమవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాదుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, గ్రామ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపిటిసి శంకరమ్మ, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, నోముల మాధవరెడ్డి, చిల్లర జంగయ్య, అందెల అరీష్, దుర్గం నరేష్, బందారపు లక్ష్మణ్, పక్కీరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిండీస్ ల్యాబ్ రియాక్టర్ పేలిన ఘటనలో చికిత్స పొందుతూ ఒకరు మృతి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని హిండీస్ ల్యాబ్‌లో రియాక్టర్ పేలిన ఘటనలో చికిత్స పొందుతూ ఒక కార్మికుడు మృతి చెందారు. వెలిమినేడు శివారులోని హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో గత నెల 24న ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా మారడంతో క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బల్దేవ్ ఓరాన్(24) అనే కార్మికుడు మృతి చెందాడు. మృతుడు బల్‌దేవ్ గత మూడు సంవత్సరాల క్రితం ఇక్కడకు వచ్చి ఇదే పరిశ్రమలో ప్రొడక్షన్ డిపార్టుమెంట్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. మృతుడి తల్లి దుగ్దేవి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఝార్ఖండ్ రాష్టానికి పంపామని, ప్రమాదంలో గాయపడిన ఏడుగురిలో ఒకరు మృతి చెందగా ఐదుగురు కోలుకుని డిశ్చార్జి అయినట్లు, ప్రకాశం జిల్లాకు చెందిన లక్ష్మీరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ ఎన్. ధర్మా తెలిపారు.

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



దళిత బంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే సిఎం కెసిఆర్ సంకల్పమని, పేద దళితుల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వేంబావి గ్రామంలో దళిత బంధు కింద ఎంపికైన 17 మంది లబ్దిదారులకు యూనిట్లను అందజేశారు. పథకంలో మంజూరైన ట్రాక్టర్లు, కార్లు, ఆటోలు, డెయిరీ ఫామ్‌లను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మెప్పు కోరే నాయకుడు సిఎం కెసిఆర్ మాత్రమేనని, ఆయన ఆదర్శ పాలనతోనే దళిత బంధు పథకం దేశానికి ఆదర్శమైందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల కోసం తీసుకువచ్చిన పథకాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనైనా దళితుల అభ్యున్నతికై ఏం చేశారో వివరించాలన్నారు. రాజకీయ కక్ష సాధింపులకు బిజెపి కేరాఫ్ అడ్రస్ అని, కులాలు, మతాల పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందే నీచబుద్ధి బిజెపి నాయకులదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, వైస్ ఎంపిపి మర్ల అలివేలు రామిరెడ్డి, సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, ఎంపిడివో లాజర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినకన్న వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయిలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, జనగాం నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెవ్యకాసం జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(తెవ్యకాసం) జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకటరాములు హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు వర్క్‌షాప్‌కు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:** సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ బిక్ష కాదని ఆది ఉద్యోగుల హక్కు అని అందుకే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి కొనసాగించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు అన్నారు. గురువారం సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పలువురు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు 'టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం వెంకన్న ,మండల ప్రధాన కార్యదర్శి బండ్ల రమేష్, ఉపాధ్యాయులు బి గోవింద్ కె వీరేందర్ ,జమాల్ షరీఫ్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి వ్యతిరేకంగా నాగారం మండల ఉపాధ్యాయ సంఘాలు నిరసన వ్యక్తం చేసి అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ సి ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి విధానం వల్ల ఉపాధ్యాయులకు నష్టవాటిలతోని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నాగారం మండల అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి కాసం చక్రధర్, గుండేటి లక్ష్మణ్ ,పగిల్ల రమేష్, వంట ఎల్లయ్య మహమ్మద్ రఫీ సమాచారి శ్రీధర్ రెడ్డి అంజద్ రాములు రామ్ సైదులు రఘు నవీన్ రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గ్రామ రెవెన్యూ సభ్యులు సహాయం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరి రావు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో వీఆర్ఏల 39వ నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపి అనంతరం మాట్లాడుతూ వీఆర్ఏలు సమ్మె నిర్వహించడంతో తాసిల్దార్ కార్యాలయంలో పనులన్నీ కొంటుపడ్డాయని వీఆర్ఏలు లేటు కార్యాలయంలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి వీఆర్ఏల అబద్ధమైన డిమాండ్ నెరవేర్చి విధుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏకలక్ష్మి, భవానిర్మా కార్మికుల సంఘం నగరం మండల అధ్యక్షులు అనంతరం మల్లయ్య భవాని మన కార్మికులు మల్లెపాక సోమయ్య చిప్ప లపల్లి సాలయ్య కన్నెబోయిన అవిలయ్య పానుగంటి వెంకన్న దుర్గేష్ వెంకన్న పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెరబోయిన గూడెం బిక్కేరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రావనకు పాల్పడుతున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థినికి స్టేట్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఇంప్రూవ్మెంట్ ఎగ్జామ్ లో బైపీసీ విద్యార్థిని 437 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



మాజీ మంత్రి వర్యులు, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు సరైనది కాదని మాజీమంత్రి వర్యులు, టీపీసీసీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ప్రజల చేత ఎన్నుకోబడిన మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్ పై అకారణంగా అత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఎలాంటి విచారణలు లేకుండా పోలీసులు నమోదు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు మారుతాయని పోలీసులు ఏ ఒక్కరికి అనుకూలంగా వ్యవహరించకుండా నిజా నిజాలు తెలుసుకొని, నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. త్వరలో ఎన్నికలు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను పార్టీని, అణచివేసేందుకు అధికార పార్టీ నేతలు తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మంజూరైన ఆసరా పెన్షన్ లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయగా, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లచే పంపిణీ చేయాలని సూచనలు చేసినప్పటికీ టిఆర్ఎస్ నేతలు అత్యుత్సాహంతో అధికారుల నుండి కార్డులను బలవంతంగా లాక్కొని,కాంగ్రెస్ కౌన్సిలర్ వార్డులో పంపిణీ చేసి ఘర్షణ వాతావరణ సృష్టిస్తున్నారని అన్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ కేసులకు కాంగ్రెస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. బైరు శైలేందర్ గౌడ్ పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## కార్పొరేట్ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వేధింపులకు ఆర్‌టిఏ ఎజెంట్ బలి

**సూర్యాపేట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్య వేధింపులకు మానసికంగా వేదన చెందిన కోదురుకు చెందిన ఆర్‌టిఏ ఏజెంట్ , రవీందర్ గౌడ్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో పిడిఎస్ యు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ రవీందర్ మరణానికి కారణమైన శ్రీ చైతన్య యజమాన్యం శ్రీధర్ పై వెరుకుని శ్రీనివాస్ ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి రవీందర్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, మృతుని పిల్లలకి శ్రీ చైతన్య పాఠశాల నందు ఉచితంగా విద్యను అందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు

## సొంత ఖర్చులు వెచ్చించి అందరిచే ప్రశంసలందుకున్న జెల్లా పరమేష్

**రాజపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో గత కొంతకాలంగా నెలకొన్న మురికి కాలువ సమస్య గురువారం జెల్లా పరమేష్ సంత ఖర్చులతో పరిష్కారం చేయగా ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు .మురికి కాలువ సరిగా లేకపోవడంతో విద్యార్థుల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుండగా స్థానిక ప్రతినిధులు తమ పరిధిలోకి రాదంటూ నిర్లక్ష్యం చేయడంతో సమస్య అలాగే ఉండిపోయింది. స్థానిక సోషల్ మీడియాలో ఇట్టి విషయాన్ని చూసిన జెల్లా పరమేష్ వెంటనే స్పందించి మెరుపు వేగంతో పనులు చేయించారు. 11 వేల రూపాయల సొంత ఖర్చులతో మురికి కాలువ పనులు జరిపించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో అనేక మంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** జగద్గిరి గుట్ట చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని స్థానిక జాగృతి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో చాలా రోజుల క్రితమే ఐలమ్మ నెలకొల్పగా 31తేది రాత్రి గుర్తు తెలియని వారు చేసిన దాడిలో చెయ్యి కొంత భాగం విరిగిపోయిందని, వెంటనే విచారణ చేయించి సీసీ పుటేజ్ ఆధారంగా దొషలను గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు సట్టు తిరుమలేష డిమాండ్ చేశారు. చేయి విరిగిన భాగాన్ని వెంటనే స్థానిక అధికారులు బాద్యత తీసుకొని విరిగిపోయిన భాగాన్ని బాగు చేసి విగ్రహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, వెంటనే సంబంధిత పోలీసు అధికారులు స్థానిక మున్సిపల్ అధికారులు చొరవ చేయాలని కోరుతూ. ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.

## తలకిందులుగా వీఆర్ఏల నిరసన

**రాజపేట సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** రాజపేట మండలంలో 39 రోజులుగా దీక్షలు చేపట్టిన వీఆర్ఏలు గురువారం వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. ఆ సంఘం జిల్లా కోఆర్డినేటర్ మీసాల జగన్ దీక్ష శిబిరంలో తలకిందులుగా ఉండి నిరసన తెలిపారు. వీఆర్ఏలకు బీఎస్పీ నాయకులు గంధ మల్ల లింగస్వామి, కొమ్ము ప్రకాష్, సరిత తదితరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మైలారం కృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ మీసాల జగన్, మహిళా కో కన్వీనర్లు గజ్వేల్ కవిత, శ్రీను, నరసింహ, చంద్రకళ, మహాలక్ష్మి ,స్వరూప, బాలయ్య, కిష్టయ్య ,పెంటయ్య, అంజయ్య, నవీన్ ,రమేష్ తదితరులు ఉన్నారు.

## రాజపేట పోలీస్ స్టేషన్లో మట్టి వినాయకుని ఏర్పాటు

**రాజాపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** రాజపేట లోని పోలీస్ స్టేషన్లో ఎస్ఎస్ శ్రీనివాసరెడ్డి మట్టి వినాయకుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైతోపాటు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు .అందుకోసం ప్రత్యేకమైన ఆకర్షణీయమైన వంటపాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** ఈ నెల 4న శంషాబాద్‌లో నిర్వహించే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై విస్తృత చర్చ నిర్వహించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భస్కార్, కలకొండ సంజీవ, కురుమిద్దె శ్రీనివాస్, పొట్ట శంకరయ్య, చిలువేరు అంజయ్య, సుర్వి నర్సింహా, పొట్ట సత్యం, పల్లె మల్లారెడ్డి, నల్లబెల్లి ముత్యాలు, మారగోని నాగరాజు, మన్నె బీమ్‌రెడ్డి తదితరులున్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమే సిపిఎం లక్ష్యం

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓగించడమే సిపిఎం లక్ష్యంగా పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొంతగాని పెద్దులు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం అనురిస్తున్న విధానాలతో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో దోనూరి నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, దోడ వినోద్‌రెడ్డి, ఐతరాజు గాలయ్య, చింతకాయల నరసింహా, జనుగల నరసి ంహా, సుర్కంటి రంగారెడ్డి, రావిరాల మల్లేశం, లక్ష్మీనారాయణ, లాలయ్య, సత్తయ్య, నర్సిరెడ్డి, భిక్షం తదితరులున్నారు.

## మత్స్యగిరీషుడికి కంచర్ల ప్రత్యేక పూజలు

**వలిగొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీశ్రీశ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామిని రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ ధర్మకర్త అంబటి మోహన్, కాడిగళ్ల లింగయ్య, గాజుల మల్లేశం, రెబ్బస్ భిక్షపతి తదితరులున్నారు.

## టాటా ఎసి వాహనం ఢీ : బాలిక మృతి

**వలిగొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

బాటాటా ఎసి వాహనం ఢీకుని బాలిక మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జాలు కాలువ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బొడ్డు లింగస్వామి కుమార్తె సీతార(5) రోడ్డు తాటుతుండగా గోకారం నుంచి వలిగొండు వెళ్తున్న ఆటో అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలిక తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందింది. బాలిక మృతికి డ్రైవర్ కల్లెం శ్రీరాములు కారణమంటూ ఆరోపిస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని డ్రైవర్ ఇంటి ముందు వేసి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎలంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. సిఐ మోతీరాం, ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్‌లు ఇరు వర్గాలతో మాట్లాడి బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

## డిఎస్‌పి పరిశీలన

**డిండి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** గణేష్ నిమజ్జన పాయింట్లను మండలంలోని బాపనికుంట ప్రాజెక్టు డిండి ప్రాజెక్టు వద్ద నిమజ్జనం పాయింట్లను డీఎస్పీ నాగేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రశాంత్, డిండి సర్కిల్ సీఐ పరశురామ్, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు,

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ, పిఆర్ టీయూ,యూటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లోటుపాట్లను తెలుసుకొని సిపిఎస్ విధానాన్ని సీఎం. కేసీఆర్ ఇప్పటికైనా పునరాలోచించుకుని ఈవిధానాన్ని రద్దుచేయుటకు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వం అని చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దు విషయంలో ముందడుగు వేయాలని,ఉద్యోగుల కుటుంబాలను రోడ్డున పడుస్తున్న ఏ మాత్రం భద్రతలేని సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఎబినైజర్, కోర్ర లోక్యానాయక్, గోనే దేవకుమార్, జగదీష్, నల్లా నర్సింహ,ఈదయ్య,జనార్ధన్‌రెడ్డి, సూర్య, సీతారాం నాయక్, ఏజే నర్సింహారావు,నాగరా జు,గోవర్ధన రెడ్డి,నరస్వతి, కళమ్మ, నీరజా, మంజుల, సౌజన్య పాల్గొన్నారు.

## వాడవాడలో కొలువుదీరిన గణపయ్య

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

వినాయక చవితిని పురస్కరించుకుని బుధవారం మండలకేంద్రంతో మండల పరిధిలోని గ్రామాల్లో వాడవాడన మండపాలను ఏర్పాటు చేసుకుని గణపయ్య విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ఘనంగా వినాయక చవితి పండుగను ఘనంగా జరుకున్నారు. ఈసందర్భంగా పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవునికి నైవేధ్యాలు సమర్పించారు. దీంతో పాటు కొండమల్లేపల్లి పట్టంలోని మూడవ వార్డు సభ్యుడు ముడిగే శేఖర్‌యాదవ్ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ఆ కాలనీ ఏర్పాటు చేసిన వినాయుని దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. వినాయక చవితిని సందర్భంగా పోటాపోటీగా మండపాలు ఏర్పాటు చేసి బాగా ఖర్చుచేసిన యువత, పూల, పండ్ల ధరలు లెక్కలు వచ్చాయి. ఇక లడ్డులకు వివరీతంగా లెట్లు పెరిగాయని పలువురు వాపోయారు. మట్టి వినాయకులకు పెరిగిన డిమాండ్. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూధీపాల వేణుధర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,ఉపసర్పంచి గంధం సురేష్,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమనత్ దహ్రూనాయక్, యూత్‌అధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్,కొడిదాల వెంకటయ్య,పాండు,యాదలి,తోటపల్లి శ్రీను, రావుల సత్యనారయణ,రావుల వెంకటయ్య,అంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లా వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్‌షాప్ ఈ నెల 3వ తేదీన తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో జరుగుతుందని ఈ వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాప్‌కు రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించడం జరుగుతుందన్నారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వర్ క్‌షాప్‌కు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు మండల నాయకులు పేర్కొన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా గురువారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాదం భిక్షపతి, రెబెల్ల శరత్, లింగస్వామి, సత్తయ్య, రామ్మూర్తి, వెంకటాచారి, సైదులు, రవీందర్, ధర్మేందర్‌రెడ్డి, రేవతి, స్లీవమ్మ, వనజ, శ్రీవిద్య, శైలజ, మంజుల, కవిత, విజయలక్ష్మి, పద్మజ, మాధవి, తిరుమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్ట సవరణలు మానుకోవాలి

**చిట్యాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఎన్నో పోరాటాలు, ఆందోళనల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి మార్చి వేస్తుందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాలలో గురువారం జరిగిన సిఐటియు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కార్మిక చట్టాలను సవరించడం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక కేంద్రంగా ఉన్న చిట్యాలలో సిఐటియు జిల్లా 12వ మహాసభలు నవంబర్ 11, 12 తేదీలలో జరపనున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభల ఆహ్వాన సంగం గౌరవ అధ్యక్షులుగా చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల వీరారెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరట్‌పల్లి హనుమంతు, పాటి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డిలతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, మాజీ జడ్పీటీసి పామనుగుల్ల అచ్చాలు, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఆరూరి శ్రీను, సిఐటియు జిల్లా నాయకులు ఎండి సలీం, దబ్బికార్ మల్లేష్, నారబోయిన శ్రీనివాసులు, దండెంపల్లి సత్తయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

శంషాబాద్‌లో ఈ నెల 4న నిర్వహించే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. గురువారం సిపిఐ మండల కార్యాలయంలో పల్లె శేఖర్‌రెడ్డి అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఘనత సిపిఐకే దక్కిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాలపై సుదీర్ఘ చర్చ నిర్వహించి పలు తీర్మాణాలు చేయడం జరుగుతుందని, అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పగిళ్ల మోహన్‌రెడ్డి, రహమాన్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, నీళ్ల భిక్షపతి, రోషనగారి అంజయ్య, సింగపంగ బుచ్చయ్య తదితరులున్నారు.

## గిరిజన తండాలను స్వయం పాలన దిశగా తీసుకెళ్లిన ఘనత కెసిఆర్‌దే

**నాంపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** తెలంగాణ స్వరాష్ట్ర పగ్గాలు చేపట్టిన తరువాత అనేక పాలనా సంస్కరణల వల్ల ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ద వల్లనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడం వల్లనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయితీ పరిధిలోని రాయికుంట తండాలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని 3167 తండాలను నూతన గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వాలు గిరిజన తండాలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం స్వతంత్ర గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేయడం వలన సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా ఎన్నికై తండాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి మాట్లాడుతూ రాబోవు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నాఉరు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి వెలుగోటి వెంకటేశ్వరరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పానుగంటి రాజని వెంకన్నగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహరావు, ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆర్ధిక వెన్నుముఖ జీవిత బీమా సంస్థ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** దేశానికి ఆర్ధిక వెన్నుముఖ భారతీయ జీవిత సంస్థ అని తహశీల్దార్ కారెడ్డి పార్థసింహారెడ్డి అన్నారు. స్థానిక జీవిత బీమా కార్యాలయంలో 66వ వ్యవస్థాపక వారోత్సవాల వేడుకలను ఆయన గురువారం ప్రారంభించి ప్రసంగించారు. రూ.5 కోట్ల మూల పెట్టుబడి వ్యయంతో ప్రారంభమైన ఎల్ఐసి దినదినాభివృద్ధి చెందుతూ దేశ ఆర్ధిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి.వెంకన్న, కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులున్నారు.

## విఘ్నాధిపతికి ఏసిరెడ్డి ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకునికి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విఘ్నాలన్ని తొలగి గ్రామస్తులందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, నాయకులు రత్నం నర్సింహ, కొయగూర నర్సింహ, చెరుకు రామలింగం, చెరుకు ప్రవీణ్, కుంభం భాషయ్య, సోమగోని నర్సింహ, బొడిగె సాయికుమార్, బొడిగే ప్రభాకర్, జవాజి శేఖర్, గోపగోని లింగస్వామి, చెరుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని హిండీస్ ల్యాబ్ పరిశ్రమలో గత నెల 24వ తేదీన రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన కార్మికుడు బల్‌దేవ్ కుటుంబానికి కోటి రూపాయలు, గాయపడిన కార్మికులకు రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని జిల్లా డిప్యూటీ కమీషన్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ పి. సోమరాజుకు గురువారం గ్రామానికి చెందిన బైకాని నాగరాజు యాదవ్ పలువురు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. పరిశ్రమలో విధులు నిర్వహజంచే కార్మికులు రక్షణ పరికరాలు ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అనుభవం, అర్హత లేని కార్మికులకు తీసుకువచ్చి తక్కువ జీతాలిచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకుంటున్నారన్నారు. ఇలాంటి కార్మికులతో పని చేయించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమ జనావాసాలకు దగ్గరగా ఉండడం వలన ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సమీపంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వెంటనే ఈ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు బైకాని నాగరాజు యాదవ్, ఏర్పుల శ్రీశైలం, దోటి అంజయ్య, తాటికొండ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వం అండ

**చింతపల్లి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను ఆదుకునేందుకు ఎంతో కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెలే రమావత్‌రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలపరిధిలోని గొడకండ్ల గ్రామంలో ఆసరా పింఛన్లు అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ముందుందని పేర్కొన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక 2రికి ఆసరా పింఛన్లు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గొడకొండ్ల గ్రామంలో 176 మంది లబ్దిదారులకు మంజూరైన నూతన ఆసరా పింఛన్ల కార్డులను అందజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని, ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అంది స్తుందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు స ంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. రాబోవు కాలంలో మరోసారి తెలంగాణ ప్రభుత్వానికి అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి తిరుపతిగౌడ్, ఉప సర్పంచ్ కట్కూరి నారాయణగౌడ్, మాసా భాస్కర్, మల్లోజు జగనాచారి, వార్డు సభ్యులు శంకర్, ఆకుతోట నర్సింహ, పులిరాజ్, డిప్యూటీ తహసిల్దార్ ఉమ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను వెంటనే నిలిపివేయాలి

**చింతలపాలెం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** సిపిఎస్‌ను వెంటనే నిలిపివేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2004 నుండి సిపిఎస్ అమలు చేస్తున్నారని, అందుకుగాను సెప్టెంబర్ 1 విద్రోహదినంగా పరిగణిస్తూ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. టిఎఫ్ ఆర్‌డిఏ చట్టం ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలవుతున్న సిపిఎస్ విధానం వారికి పదవీ విరమణ తర్వాత కనీస పెన్షన్ అందకుండా, సామాజిక భద్రత లేకుండా చేసి ందని, వారి పాలిట శాపంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ఉద్యోగులు శ్రీనివాసాచారి, నారాయణరావు, బాబు, శ్రీనివాస్, అన్నపూర్ణ, నరేందర్, చంపాలాల్, రామకృష్ణ పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా రెండవసారి ఉస్తేల సృజన ఎన్నిక

**చింతలపాలెం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** మండలకేంద్రానికి చెందిన ఉస్తేల సృజన భారత జాతీయ మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా రెండ వసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్ఎఫ్ఐడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు హనుమకొండలో ఆగష్ట్ 28, 29, 30 తేదీలలో నిర్వహించడం జరిగిందనా న్నరు. ఈ సభలలో తనను రెండవసారి రా ష్ట్ర అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయితా ్యలపై, మహిళల హక్కులపై పోరాటాలు కొనసాగించి మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కల్పన కోసం రానున్న రోజుల్లో ఉద్యమాలు చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ తెలంగాణ రా ష్ట్ర నాయకత్వానికి, మహిళ సమాఖ్య జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన మండల

## సిపిఐ నాయకత్వం ...

రెండవసారి తెలంగాణ రాష్ట్ర మహిళ సమాఖ్య అధ్యక్షురాలిగా ఉస్తేల సృజన ఎన్నికైనందుకు గాను స్థానిక సిపిఐనాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి రవి, జియాలుద్దీన్, అంకరాజు, వీరబాబు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అనంతరం గరుడ వాహన సేవను అర్చకులు నిర్వహించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మఠంపల్లి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలవ్యాప్తంగా, వాడవాడలా వినాయక మండపాలు వెలిశాయి. విగ్రహాలను సాంస్కృతిక కార్యక్రమాలతో మండపాలకు తరలించి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని పలు విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో మొదటిరోజు అయిన గురువారం మండలకేం ద్రంలోని రెడ్డి పరివార్, ఆర్యవైశ్య, ముదిరాజ్, యాదవ, కనకదుర్గానగర్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.